# అనుభవాని కొస్తేగాని ...!!!



* రచన: శ్రీ గంధవరపు వెంకట్రావు *

భూమి కతి తక్కువదూరంగా ఎగురుతున్న విమానం నుండి చూచేవారికి పట్టణం మధ్యలో విశాలమైన రోడ్డు కిరుప్రక్కల కనబడుతున్న జనసమూహం 'క్యూ' అందమైన క్రోటన్సులా కనబడుతోంది. దాహంతో బాధపడే పశువులకు నీళ్ళు పిచికారి కొట్టుతున్నట్లు 'క్యూ' పొడవునా సోడాబండ్లు సేద తీర్చుతున్నాయి. లింగ భేధం లేకుండా యెవరిమట్టుకు వారు వచ్చి క్యూని పెంచుతున్నారు. రేషను బియ్యం గుమాస్తా గురునాథం అధికారు లిస్తున్న స్పెషల్ పర్మిట్ల కాగితాలతో జేబు పెంచుతున్నాడు. మండు టెండలో మల మల మాడుతున్న పాట్లలు కేజి బియ్యంకోసం కేకలు వెయ్యకుండా యుద్ధంలో పట్టుబడిన సైనికులులా ఓర్పుతో నిలబడ్డారు. రోడ్డు మలుపు ప్రకారం 'క్యూ' కూడా మలుపు తిరిగి మరికొంతదూరం పెరిగింది.

రేషను షాపు అట్టపై సుద్ద ముక్కతో వ్రాయబడిన 'రూపాయికి–కేజి బియ్యం, కుటుంబానికి వారానికి ఒక కేజి మాత్రమే కార్డుపై యివ్వబడును.'

గురునాథం రూపాయి అందుకుని బియ్యం త్రాసులో పోసి అణాయెత్తు బంగారం తూస్తున్న ధర్మకాటాలా దానిని పరికించి మరీపోస్తున్నాడు. త్రాసులో కేజి బియ్యం మాత్రమే తూచబడుతున్నా, త్రాసు మాత్రం ఒక్కసారి పది కేజీలు తూచగల పెద్ద పరిమాణం గల పళ్ళాలు యిటుఅటు సమానంగావున్నాయి. గురునాథం తలపై పెద్ద సైజుగల సీలింగు ఫేను తనవున్న కెపాసిటీని గుర్తు చేస్తున్నట్లు జోరుగా తిరుగుతోంది. గది ద్వారం మధ్యగా త్రాసు వేలాడదీశారు గురునాథం. ఫేను గాలికి త్రాసు పళ్ళెం ఒకటి క్రిందకి వాలడం గురునాథంకి తెలుసు ఆ పళ్ళెంలో బియ్యం పొయ్యడం అతని ధర్మకాటా సిద్ధాంతం.

ప్రతీ కేజికి సుమారు యాభై గ్రాములు బియ్యం ఫేను గాలివల్ల అతనికి కలసివస్తున్నట్లు ఏనాడో తెలుసుకున్నాడు. కాని యీ విషయం అధికారులకు గాని బియ్యం పుచ్చుకుంటున్న వారికిగాని తెలీదు. ప్రతిరోజూ యీ విధంగా కొన్ని కేజీల బియ్యం గురునాథంకి హస్తగతమయ్యేవి. డిపో మూసుకుని వెళ్ళేముందు బియ్యం బస్తాల లెక్క జమ, అలాగే సొమ్ముకూడా సరిపోయిందో లేదో చూచుకుని ఎకౌంటు అంతా అధికారులకు అప్పజెప్పి, ఫేను గాలివల్ల తనకు మిగిలిన కొన్ని కేజీల బియ్యం తీసుకపోయేవాడు. ధరలు విపరీతంగా పెరగడం తన అదృష్టంగా భావించుకుని కేజి రెండు రూపాయిల చొప్పున బయటికి అమ్మేవాడు.

ఒకవేళ ఎలక్ట్రిసిటి యిబ్బందివల్ల ఫేను పావు గంట గాని అరగంట గాని ఆగిన, చిర మొర లాడుతుండేవాడు. ప్రక్కనవున్న తన హెల్పరు సన్యాసితో చూడురా! మన గుడ్డి ప్రభుత్వం! కరంటు ఆపేశారు. ఇక నాపని వాళ్ళంతా చెడుతేల! మన ప్రభుత్వం యెప్పుడూ కరంటు కొరత అంటుంటారు. విదేశాలలో కరంటు బాగా వినియోగించుకోండయ్యా అని వాళ్ళు మొర పెడతారు, మన వాళ్ళు దీనిని మరచిపోండయ్యా అంటుంటారు. అంచనాలేని గుడ్డి ప్రభుత్వం మనది' అనేవాడు.

కారణం తెలీదుగాని ఆ రోజు పన్నెండు గంటలకే కరంటు ఆగిపోయింది. గురునాథం కరంటు వాళ్ళను తన మనసులో యిష్టం వచ్చినట్లు తిట్టుకుంటూ 'క్యూ' లో వున్న వారికి కేజి బియ్యం చొప్పున యిస్తూ త్రాసు పైపున ఫేనువేపు గుడ్లు మిటకరించుకుని చూస్తున్నాడు. తూకంలో ఏమైన లోపముంటే 'వాలుకు గింజలు త్రాసులో పడతాయి బాబు' అనేవారు బియ్యం పుచ్చుకుంటున్న వారు. ఫేను తిరగకపోతే తన పప్పులుడకవని అనుభవంమీద ఏనాడో తెలుసుకున్నాడు:

గదిలో గడియారం నాలుగు గంటలు చూపెడుతోంది. గురునాథం ముఖం మరింత వివర్ణమైంది. ఫేను ఆగిన నుండి యిప్పటివరకు అప్పుడే రెండు బస్తాల బియ్యం 'క్యూ'లో వున్న వారికి యిచ్చివేయవలసివచ్చిందని బాధపడుతున్నాడు. ఇంతలో మంచి ఆలోచన తట్టింది

'ఒక్క నిముషం ఆగండి' అంటూ 'క్యూ' ముందువున్న ఒకరివద్ద అనుమతి తీసుకుని, ప్రక్క గదిలోకి వెళ్ళి శ్రీనివాసుని ఫోటోకి, ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్‌కి దండంపెట్టి యథా ప్రకారం వచ్చి కూర్చున్నాడు. అయినా కరంటు రాలేదు, ఫేను తిరగలేదు, నిస్పృహ చెందాడు. మూడవ బస్తా విప్పవలసివస్తున్నందుకు మూలుగుతున్నాడు.

'బాబు మేం ఆరుగురం కుటుంబం, వారానికి ఒక కేజీ బియ్యం ఏం చాలతాయి దయవుంచి రెండు కేజీలు యిప్పించండి' అన్నాడు ఒక నిరుపేద దీనంగా.

'నేనేవద్దన్నయ్యా! నీకు రెండు కేజీలు యివ్వడానికి వెళ్ళి రేషన్ ఆఫీసరుగారి దగ్గర మొరపెట్టుకో, అతను స్పెషల్ పర్మిటు యిస్తే రెండు కేజీ లేమిటి రెండు బస్తాలిస్తాను' అన్నాడు గురునాథం బెదరింపుగా.

'అలా అనకండి బాబు! 'క్యూ'లో నిలబడకుండా ప్రక్కనుండి వచ్చిన ఆ అమ్మాయికి ఆరు కేజీలు యిప్పుడే యిచ్చారుగా' అన్నాడు కాస్త ధైర్యం చేసుకుని.

'ఆమెవద్ద రేషను ఆఫీసరుగారి స్పెషల్ పర్మిటు వుంది! అర్థమైందా? ఇంకా వివరంగా చెప్పాలంటే బోలెడుంది తెలుసా' అన్నాడు అసహ్యంగా చూస్తూ.

'సరే నాకెందుకా విషయం' అంటూ ఏమి పట్టించుకోకుండానే అతని కేజీ బియ్యం తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

రేషను ఆఫీసరుగారి ఆఫీసు ఆకలిమంటల నిరుపేదలతోను, ఆ స్త్రిపరులతోను అస్తవ్యస్తంగా వుంది. స్వాతంత్ర్యంకోసం పోరాడిన సమరయోధులు జైలునుండి అప్పుడే విడుదలై వచ్చినట్లు బక్కచిక్కిన నిరుపేదలు. స్వాతంత్ర్య సంపాదనకోసం బ్రిటిషువారితో పోరాడడానికిగాను రోజుకు నాలుగుపూటలు మస్తుగా తిని, ఏనుగు గుమ్మటంలావున్న ధనికవర్గం అయిన బియ్యం వ్యాపార


WECO

మోటార్లు - పంపులు
మరియు
మోనో బ్లాక్‌లు

♦ చక్కని పరుగు.
♦ చిరకాల మన్నిక.
♦ ఖర్చులో తక్కువ.

మా తయారింపులు :

* ఎలక్ట్రిక్ మోటారులు.
* సెంట్రిఫ్యూగల్ పంపులు.
* డొమెస్టిక్ పంపులు.
* మోనోబ్లాక్ సెట్స్.



: వివరములకు :

గ్రామ్స్:—"టెర్మినల్స్" ఫోన్ : ఆఫీసు-82/206 రెసిడెన్స్-32510

వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెనీ

పీలమేడు [తపాలు పెట్టె, నెం 847] కోయంబత్తూరు_641004

నులు, చూచేవారికి వీరు వారు స్వాతంత్ర్యంకోసం కొంతైనా పాటుపడి వుండాలన్న అనుమానం కలుగక తప్పదు.

కరువుతో కడుపులు మండుతున్న గుంపు మధ్యనుండి కారులో ఒక హోల్ సేల్ వ్యాపారస్తుడు ధర్మరాజు రేషను ఆఫీసరుగారి దగ్గరకు వెళ్ళడం చూశారు. అతనిని చూచి క్షుద్బాధగలవారందరూ గుసగుసలాడడం ప్రారంభించారు. ధర్మరాజు తిన్నగా ఆఫీసరుగారి దగ్గరకు వెళ్ళి, అతివినయంగా ఒకనమస్కారము కొట్టి కుర్చీలో కూలబడ్డాడు ఆఫీసులో కొందరు పెద్దలుండడం గమనించిన ధర్మరాజు-

"సార్! యీ వంద రూపాయల నోట్లు చెల్లుతాయో చూడండి. యీ నెంబరుగల నోట్లు చెల్లవని కొంతమంది అంటున్నారు" అన్నాడు. "ఎందుకు చెల్లవండీ?" అంటూ ఆ వంద రూపాయల నోట్లు అందుకున్నారు ఆఫీసరుగారు ఆ అయిదు పెద్దకాగితాలు పరిశీలించి "అనుమానంగానే వుందండీ!"

"మీరు దయతో బేంకులో మారుస్తారని"

"అయితే వుంచమంటారా?" అన్నారు ఆఫీసరుగారు ముఖంలో పలురకాల భావాలను కనబరుస్తూ.

"ఆ!......మరిచాను. మీ షాపునుండి పేదవాళ్ళకు బియ్యం సప్లయి అనుకూలంగా వుందా?"

"అనుకూలంగా వుందా అంటారేమిటి? బియ్యంతో పాటు ఖాళీసంచులు కూడా ఆ పేదలకే అమ్మేస్తున్నాడు మా గురునాథం."

ఇద్దరూ నవ్వుకున్నారు.

"చూడండి! ధర్మరాజుగారు బియ్యం పేదలకు అందినట్లు మనం చూడాలి! అదిముఖ్యం"

"అలాగేనండి!"

ఆఫీసులో కూర్చున్నవారివేపు అదోలా చూచి "మీ పని అయిందిగా!" అన్నారు ఆఫీసరుగారు.

"శలవ్" అంటూ వెళ్ళిపోయారు.

"సరే మీరుకూడా వెళ్ళండి! ఎక్కువకాలం ఇక్కడ వుండడం అట్టె మంచిదికాదు!! రాత్రికి లాడ్జిలో కలుసుకుందాము."

'మరి...!' అంటూ నసిగాడు ధర్మరాజు.

'తెలుసులేండి...! మరి...!!!' నసిగారు ఆఫీసరుగారు.

'ఓ!...అదా! లాడ్జిలో విషయం నే ఎరంజ్ చేస్తానుగా! అంటూ ధర్మరాజు వెళ్ళిపోయేసరికి గురునాథం వచ్చాడు.

'ఏం గురునాథం బాగా చమటలుపట్టి వచ్చావు! పరుగెత్తావా? అన్నారు ఆఫీసరుగారు.

'లేదుసార్! నా శరీర తత్వమే అంత'

'ఫేనుగాలిక్రింద కూర్చో! చెమట పోతోంది'

'వద్దుసార్! ఫేనుగాలి మహావేడి'

'అదేమిటి గురునాథం! మన షాపులోవున్న ఫేను నీ తలపై ఎప్పుడూ తిరుగుతునే వుంటుంది మరి' అన్నాడు ధర్మరాజు.

'మన షాపులోవున్న ఫేను కాస్త చల్లనిది'

'అంటే యీగదిలోవున్న ఫేను మహా వేడిదంటావు అంతేనా' అన్నారు ఆఫీసరుగారు కాస్త దురుసుగా.

'అదికాదండీ అసలు విషయం! మీ యెదుట కుర్చీపై కూర్చునే అర్హత తనకిలేదని! అలా అనలేక ఫేను గాలి వేడి అంటున్నాడు మన గురునాథం' కాస్త సరిదిద్దాడు ధర్మరాజు,

Tel : Export Phone : 135

ఏనుగు బ్రాండ్

CARNATAKA KNITTING COMPANY
INDIA
CKC

సి. కె. సి. బనియన్లు
ధరించుటకు హాయినిచ్చును.
అన్ని చోట్ల దొరకును.

: తయారించువారు :

THE CARNATAKA KNITTING CO.,
Post Box No. 252
TIRUPUR - 638602

'ధర్మరాజుగారూ; మీ గుమాస్తా గురునాథంకి నేనంటే యెంతో గౌరవమండి' అంటూ గురునాథం వేపు ఒక చిరునవ్వు చిందించారు.

'చిత్తం' అంటూ గంగిరెద్దులా తలూపేడు.

'చూడు గురునాథం! మీడీలరు ధర్మరాజుగారితో మనకేంగాని బీదవాళ్ళకు కార్డుపై సక్రమంగా బియ్యం అందినట్లు చూడు! అసలు గుట్టు మాత్రం బయటకు పొక్కకూడదు,'

'చిత్తం' అంటూ తిరుగుతున్న ఫేను వైపు అప్యాయంగా చూశాడు.

'సరే వస్తామండి' అంటూ ధర్మరాజు లేచాడు.

'శలవ్! నేను వస్తాను బాబు' అన్నాడు గురునాథం.

'మంచిది'

'ధర్మరాజు, గురునాథం ఆఫీసరు గది దాటి అవతలకు వెళ్ళేసరికి బంట్రోతుద్వారా గురునాథం కబురు'

'ఏం బాబు పిలిచారా?'

'చూడు గురునాథం! నీ కుటుంబానికి సరిపడ్డ బియ్యం డిపో నుండి తీసుకో! ఎంతమాత్రం యిబ్బంది పడకు!! యిదిగో వంద రూపాయలు ఖర్చుచేసుకో' అంటూ అందించారు.

'క్షమించండి! నాకు మీ నూరు రూపాయలు అవసరం లేదు. మీరన్న మొదటిమాట మాత్రం నాకు సంతోషం' అంటూ ఆఫీసరుగారి వేపు అసహ్యంగాను, ఫేను వేపు ఆనందంగాను చూశాడు.

'అంటే నువ్వు ఆనెస్టు నన్నమాట' ఈమాట కోపంగా వచ్చింది.

'ఆనెస్టు అని అనను; అలా అని అత్యాశాపరుడను కాను' సహజంగా అన్నాడు.

'సరే బయటకు పో! నీపని తరువాత చెప్తాను'

గురునాథం చరచరా బయటకు వచ్చాడు.

ఇంతలో ఎలక్ట్రిసిటి వుద్యోగులు బియ్యం స్పెషల్ పర్మిట్ కోసం రేషను ఆఫీసరుగారిదగ్గరకు వచ్చేరు. వీళ్ళలో ఒకరు యెదురుగా వస్తున్న గురునాథంను చూచి 'ఏమండోయ్! రేషను గురునాథంగారు బాగున్నారా?' అన్నాడు.

'మీదయ వుండాలిగాని; బాగున్నాలే' అన్నాడు గురునాథం ముక్తసరిగ.


'మాదయ యెందుకు పనికొస్తుందండి! మీదయవుంటే ఒక కేజి బియ్యంఅయినా యెక్కువ యిస్తారు.'

'అమ్మమ్మా!! అలా అనకండి! మీదయ నాకు చాల ముఖ్యం.'

నవ్వుకుంటూ గురునాథం వెళ్ళిపోయాడు.

బయటవున్న కూలిజనం గట్టిగా నినాదాలు చెయ్యడం ప్రారంభించారు. అదివిని ఆఫీసరుగారు బయటకు వచ్చి 'మీకేమిటి కావాలి చెప్పండి' 'బాబు ఏమిటి చెప్పమంటారు! కార్డుమీద వారానికి, కుటుంబానికి కేజి బియ్యం యిస్తున్నారు దానికోసం 'క్యూ'లో గంటల తరబడి

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము - చక్కని అమరిక.




నావెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధిచెందినది.
అన్నివిధములైన కలర్ కమలములూ
మావద్ద దొరకును.
మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును,

: తయారించువారు :

NOVEL DIAMOND WORKS

WEST RANI ST., : : TIRUCHIRAPALLI-620008

నిలబడి, డిపో దగ్గరకు చేరుకొనేసరికి బియ్యంలేవు అంటున్నారు డిపోవాళ్లు! మమ్మల్ని యెందుకింత బాధ పెడుతున్నారు! మా భార్యా పిల్లల ఉసురు మీకు తగలక మానదు' అన్నాడు దీనంగా మొరపెట్టుకుంటూ ఒకడు.

'శాంతించండి! మీ కందరికి బియ్యం సక్రమంగా అందేటట్లు యికనుండి చూస్తాను! మీరు వెళ్ళండి'

'ఏటి బాబో మీరు చూత్తరు! పెసలు పర్మిట్లు పెద్దోలికిచ్చేత్తవు, ఆల్లు బత్తాలకు బత్తాలు పట్టుక పోతరు, పోయి ఆటిల అమ్మేత్తున్నారు. సూత్తన్నంటున్నావు! ఏటి సూత్తన్నవు' అన్నాడు మరొకడు ఉద్రేకంతో.

'నువ్వు పెద్దోళ్ళవయ్యిండి మా పేదలు మాడ్చేత్తున్నవు! ఏటీ గోరం' అన్నాడు మరొకడు.

'నామాట నమ్మండి! అమెరికానుండి వచ్చిన బియ్యం మైదా ఎక్కువ కాలం నిల్వవుండడం వలన చెడిపోయినవి. అవి తిండికి ఎంతమాత్రం పనికిరావు. ఆంధ్ర బియ్యం మైదా గవర్నమెంటువారు ఇక్కడకు సరిపడేట్టు యివ్వడంలేదు. మన ప్రాంతానికి ఎక్కువ కోటా యివ్వమని వ్రాశాను, అవి రాగానే అందరికి సమానంగా అందుతాయి. నామాట నమ్మండి. మీయిళ్ళకు వెళ్ళండి' అన్నారు నమ్రతంగా.

'అవ్వొత్తెమట్టుకు నువ్వితావని ఏటి నమ్మకం; ఓకేలొచ్చినా, ఒకేలోలుకి బేక మార్కెట్టోలికి రాత్రికి రాతిరి యిచ్చేత్తరు! మాకళ్లు కప్పడనికి మూడు బత్తానిచ్చి పొమ్మంటాడా డిపోవాడు! యిదేనా నువ్వు చేసిన పని.'

'మీరు ఆవేశపడకండి! నా మాటమీద విశ్వాసముంటే తిన్నగా మీ యిళ్ళకు వెళ్ళండి! ఈ శనివారం మీకందరికి సక్రమంగా బియ్యం అందినట్లు చూస్తాను.'

నాను మా వోళ్ళందరి చెప్పి పంపించెస్కన్నా! మరి మీదయబాబో! వత్తం; పదండోయ్' అంటూ అందరూ వెళ్లిపోయారు.

బ్రతుకు దేవుడా అంటూ ఆఫీసరు తన గదిలో కూలబడ్డాడు.

కాఫీహోటల్ ప్రొప్రయిట రొకరు ఆఫీసరు దగ్గరకు వచ్చి


'సార్ నమస్కారమండి'

'నమస్తే కూర్చోండి'


'బాబు యీ వేళ ఉదయం తమరు కాఫీకి వస్తారని వేడి యిడ్లీలపై మూతపెట్టి వుంచాను. మా యింటిదగ్గర నుండి మంచి ఆవునెయ్యి తెప్పించాను. ఆరు రకాల పచ్చళ్లు నాభార్యచేత స్పెషల్ గా మీకోసమని చేయిం

MAHENDRA

పంపులు - మోటారులు
మీరు....
ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు మరియు మోటారులను
అమర్చండి.

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు సింగిల్ ఫేస్, 3 ఫేస్, మోనోబాక్స్ కపుల్ సెట్ మరియు బెల్ట్ పంపులు అన్ని సైజులలోనూ దొరకును.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులతో అంగీకరించబడినది.

:వివరములకు:

ఫోన్ : 30138 గ్రామ్స్ : "మహీపంప్"

MAHENDRA ENGINEERING WORKS
PULIYAKULAM-CQIMBATORE 641018

చాను. ప్రభువులకు దయలేదు. మా హోటల్‌కి రాలేదు' అన్నాడు అభిమానంగా.

'అబ్బా నాకోసం చాల శ్రమపడ్డావన్నమాట' చిరునవ్వుతో వచ్చిన మాట.

'ఏగా అభిమానం వుండాలిగాని యిదొక పెద్ద శ్రమా చెప్పండి'

'ఇంతకీ మీ రెందుకొచ్చారు వేగంగా చెప్పండి'

'భోజన హోటల్ నిమిత్తం బియ్యంన్నూ మైదా తమరు దయతో యిస్తారని'

'చూడండి! అమెరికా బియ్యం మాత్రం స్టాకువున్నాయి. అవిగాని తింటే అమరలోకం ప్రాప్తిస్తుంది. మరి ఆంధ్రా బియ్యం చాల తక్కువగా వున్నాయి అవి యివ్వడానికి వీలుపడదు. ఎందుకంటే కూలి జనం మొరపెట్టుకుని యిప్పుడే వెళ్ళారు. వాళ్ళ ముఖాన పిడికెడేసి బియ్యం కొట్టకపోతే యిక దోపిడీకి తలపెడతారు. కాబట్టి ప్రస్తుతం బియ్యంలేవు; ఆంధ్రా మైదా కావలంటే ఒక బస్తా యిస్తాను.'

'ఆంధ్రా బియ్యంలోనే అర్జన. ఆనందంవుంది! తమరు కాదనకండా!' అంటూ పర్సుతీసి పచ్చ కాగితాలు అందించాడు.

ఆఫీసరుగారు ఆ సొమ్ము అందుకుని 'చూడండి! ధర్మరాజుగారికీ చీటి యివ్వండి. అక్కడనుండి తీసుకోండి. రాత్రిపూట జరగాలీ పని'

హోటల్ యజమాని అక్కడే ఎగిరి గంతెయ్యాలనుకున్నాడు. కాని ఆఫీసరుగారు అక్కడే వుండడంవలన ఆ పని మానేశాడు.

ఆఫీసరుగారి గదిలో బెల్ మ్రోగింది.

'పిలిచారా బాబు!' అంటూ స్టోరు గుమాస్తా నారాయణ వచ్చాడు.

'ఆఁ పిలిచాను! చూడు నారాయణ; మన గొడౌనులో చెడిపోయిన అమెరికా బియ్యం, మైదా బస్తాలపైని 'చెడిన అమెరికా బియ్యం, చెడిన అమెరికా మైదా' అనిన్నీ, మరో ప్రక్కనవున్న ఆంధ్రా బియ్యం బస్తాలపై 'ఆంధ్రా బియ్యం' అని వ్రాసి వుంచు. చెడిన అమెరికా బియ్యం, మైదా హైద్రాబాద్ పంపివేయుటకు సిద్ధంగా వుంచు; రేపు లారీ వస్తుంది.'

'అలాగే సార్'

'ఇదిగో! నీ కట్నం' అంటూ వంద రూపాయల నోటు అందించారు.

వంద రూపాయలతో అందలం ఎక్కినంత ఆనందమైంది నారాయణకు.

'నారాయణా! మరిచాను! మా యింటికి ఆంధ్రా బియ్యం ఒక బస్తా పంపించు'

'ఏలాగు సార్ షార్టు వస్తుంది.'

'నీ ముఖం ఇదివరకులాగే ధర్మరాజుగారు వున్నారుగదయ్యా'

'ఆఁ జ్ఞాపకం వచ్చింది! అలా ఎడ్జస్టు చేయిస్తాను లెండి' వెళ్ళిపోయాడు.

* * *

గురునాథం తలపై గిర్రున ఫేను తిరుగుతోంది 'క్యూ'లో వున్నవారికి ఒక్కొక్క 'కేజి చొప్పున బియ్యం తూచి పోస్తున్నాడు. ఇంతలో స్పెషల్ పర్మిట్ అంటూ ఒక కుర్రవాడు చీటి చూపించాడు. అది చూచి అయిదు కేజీల బియ్యం ఆ కుర్రవాడికి పోశాడు గురునాథం.

'ఏమయ్యా బాబు! ఆ కుర్రోడెవరో గాని అతగాడికి అయిదు కేజీల బియ్యం యిచ్చావు. ఏమిటీ గోరం!' అన్నాడు ప్రస్తుతం కేజి బియ్యం అందుకుంటున్నవాడు.

ఘోరం అంటూ గొడవ చెయ్యకయ్యా బాబు! ఈకుర్రోడు బ్రాంది షాపులో పనిచేస్తున్నాడు. మా ఆఫీసరుకి వీడిమీద చాల దయ'

ఇంతలో గాభరాపడుతూ ధర్మరాజు డిపోవద్దకువచ్చి 'చూశావా గురునాథం; మన రేషనాఫీసరుగారు ప్రస్తుతం చావుబ్రతుకుల్లోవున్నారు' అన్నాడు ఆందోళనగా.

త్రుళ్ళిపడ్డాడు గురునాథం.

'అరె రే! కారణం ఏమిటి?' బొంగురుపోయిన గొంతుతో.

స్టోరు గుమస్తా నారాయణ లేడా! వాడు ఆంధ్రా బియ్యానికి బదులు పొరపాటున చెడిన అమెరికా బియ్యం బస్తా ఆఫీసరుగారింటికి పంపించేశాడు. ఆఫీసరుగారు కేంపు వెళ్ళామని ముందుగా ఆయనే భోంచేశారు. భోంచేసిన కొద్దిసేపటికే పడిపోయారు. వెంటనే వాంతులు, విరేచనాలు పట్టుకున్నాయి. పరిస్థితి డేంజరస్‌గా మారింది. బ్రతకడేమో మరి' అన్నాడు దిగులుపడుతూ.

'పరిస్థితి డేంజరుగాక ఏమౌతాదయ్యా! బీదోళ్ళకు బియ్యం యివ్వ యివ్వమంటె వున్నోళ్ళకి బియ్యం బస్తాలిచ్చి లక్షలు లక్షలు గడించిన పాపం వూరకేపోతాదటయ్యా' అన్నాడు ప్రస్తుతం బియ్యం అందుకుంటున్న ఆసామి.

'అవును బాబు మీరు చెప్పింది అక్షరాల నిజం! పాపం మహా పాపం పేదల కడుపులుకొట్టి కలవారు కండలు పెంచడం ఘోరం!! గురునాథం యిటు

# కలసిన మనసులు! అతకని బ్రతుకులు!!



♦ రచన : శ్రీ అడారి వెంకటరమణ (దీపశిఖ) ♦

ఊరవతల బద్ధకంగా ఒళ్ళు విరుచుకొని కళ్ళు తెరిచాడు సూర్యుడు. 'కృష్ణా! చూచావా మనం యిలా మాట్లాడుకోవడం ఆ సూర్యునికూడా యిష్టం లేదల్లే ఉంది. లేకపోతే ఇప్పటిదాకా మబ్బుగా ఉండి మనం కలుసుకునే సరికే ప్రచండ రూపం దాల్చాలా?'

'లేదు రాధా! నువ్వు తప్పుగా అర్థం చేసుకున్నావు. మన జీవితాలు ఇప్పటిదాకా ఇంట్లో పెద్దల మాటున సంఘం, లోకం, చట్టం చాటున చీకటిగా మ్రగ్గాయి. యిక ముందయినా నా వెలుగునే ఆదర్శంగా చేసుకొని చొరవగా ముందుకు ఆనందాల వెలుగులోని_ఆప్యాయతల వెల్లువలోనికి చొరబడి మీ జీవితాన్ని పునీతం చేసుకోమని ఆ సూర్య భగవానుడు మనల్ని దీవిస్తున్నాడు తప్ప మనం తప్పుగా నడుస్తున్నామని ఈ లోకంలా చెప్పి పొడవునూ లేదు, తన కిరణాలతో తరమనూ లేదు' ఆ సూర్యుడయినా అంతటి తీక్షణ కిరణాలతో మనల్ని వేరుచేసే ప్రయత్నంచేస్తేమటుకు నేను చేతులు కట్టుకు కూర్చుంటా ననుకున్నావా? పద ఆ ప్రకృతిమాత మల్లె పందిరి క్రిందకు అంటూ రాధ నడుంచుట్టూ చేతులువేసి నడిపించుకు తీసుకువెళ్ళాడు. రాలిన మల్లెల పై ఒదిగి కూర్చుంది రాధ.

ఆ మల్లె పందిరి రాటను ఆధారం చేసుకొని నిలుచున్నాడు కృష్ణ.

రాధ తలొంచుకొని మల్లెను తీసుకొని పరిశీలనగా చూస్తోంది.

'టప్' 'టప్' మరి రెండు కన్నీటి చుక్కలు రాధ బుగ్గల పైనుండి జారి ఒళ్ళోపడ్డాయి.

రాధా! ఏడుస్తున్నావా? నీకేనయం ఆ భగవంతుడు కన్నీళ్ళయినా యిచ్చాడు బాధ దిగమ్రింగుకోమని మరి నాకో...ఏడ్వడానికి కన్నీళ్ళ చెరువు ఎప్పుడో ఎండి పోయి బీటలు వేసింది. దానిలోని కలవల ఆశలుకూడ చిగురించడానికి నీటి చెమ్మయినా లేదు. రాధా! నీ కన్నీళ్ళలో వాటా అయినా యివ్వకూడదూ? కొంతవరకయినా బాధను ఉపశమింప జేసుకుంటాను.

'రాధ నిర్లిప్తంగా నవ్వింది'

అంత బాధలోనూ నవ్విన రాధ ఆ బుగలపై సొట్టలు పడ్డాయి. ఆ సొట్టలకోసం పట్టాల తప్పిన రైలునయినా ఇట్టే లేవనెత్తగలడు కృష్ణ.

'కృష్ణా! కన్నీళ్ళయితే నేను బిందెడయినా ఇవ్వగలను కాని_అవి మళ్ళా నీ కన్నీళ్ళై వస్తాయంటే నేనే మాత్రం ఒప్పుకోను. బిందెడు కన్నీళ్ళను ఒక పన్నీటి చుక్కగా మార్చే శక్తి నీతో ఉంటే నీకు ఎన్ని బిందెల నీళ్ళయినా యివ్వడానికి నేను సిద్ధమే!

'నన్నింకా నువ్వు అనుమానిస్తున్నావా రాధా! నాలో శక్తి ఉండికూడా నీ కన్నీటిని చూడడం నాకు తమాషా అనుకున్నావా? అమ్మా నాన్నలు ససేమిరా ఒప్పుకోవన్నారు. హిందూ సాంప్రదాయాన్ని కాదని ఆ కులంలేనిదానితో పోతావట్రా అని ఎన్నో అన్నారు. నేను సహించలేక పోయాను. కన్న కొడుకు భవిష్యత్తు కంటే ఆ కులమే వారికి మిన్నగా ఉన్నపుడు నేను మాత్రం అక్కడెలా ఉంటాను చెప్పు? అందుకే శాశ్వతంగా మీకు దూరంగా ఉండదలిచానని ఇల్లువిడిచి వచ్చేసాను. నేను చేసింది తప్పంటావా?

'ముమ్మాటికీ తప్పు నీదే కృష్ణా! నవమాసాలు మోసి కని పెంచి నీపై మమకారాలు పెంచుకొని, ఆత్మీయత

---

చూడు! మన రహస్య గోడౌనులో వున్న బియ్యం బస్తాలన్నీ తెప్పించి కార్డుపై 'క్యూ'లో వున్నవారందరికి యిచ్చివెయ్యి' అంటూ పశ్చాత్తాపంతో కళ్ళు తుడుచుకున్నాడు ధర్మరాజు.

'చెరుకు తియ్యగా వుందని మొదలు వరకు రోజూ అదే పనిగా తింటుంటే ప్రమాదం కదండీ' అంటూ తిరుగుతున్న ఫేను ఆపుచేసి 'క్యూ' లో వున్న వారికి బియ్యం యివ్వడం ప్రారంభించాడు గురునాథం.